




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీలు 8

## కాంగ్రెస్‌లో కనిపించని
# మాజీ బీఆర్ఎస్ నేతలు..!



▶ కాంగ్రెస్‌లో చేరిన కొత్త నాయకులకు ప్రాధాన్యత కరువు ▶ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న కొందరి సీనియర్ నాయకుల హవా ▶ గత ఎన్నికల్లో శ్రమించిన వారిని కూడా పక్కన పెట్టినట్లు ప్రచారం.. ▶ ప్రశ్నార్థకంగా మారిన కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ బీఆర్ఎస్ నేతల పరిస్థితి..!

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): వికారాబాద్ కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయ సమీకరణలు కొత్త మలుపు తీసుకుంటున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు కీలక నేతల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా తయ్యారైంది. కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారిపై ఆ పార్టీ సీనియర్ నాయకుల పెత్తనం కొనసాగించడంతో వారు ఎవ్వరికి చెప్పుకోలేక అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా వికారాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి ముగ్గురి నేతల హవా మాత్రమే కొనసాగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌పై వ్యతిరేకతతో, బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల్లో సమయంలో ఆనంద్ ఎట్టి పరిస్థితుల్లో గెలువకూడదని పార్టీ మారిన నాయకులు ప్రస్తుత వికారాబాద్ శాసన సభ్యులు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకు తీవ్రంగా కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంలో కొత్త నాయకులతో పాటు సీనియర్ నాయకులు శ్రమ ముఖ్య కారణం అని చెప్పవచ్చు. అయితే, ఎన్నికల అనంతరం కాంగ్రెస్ వర్గ సమీకరణలు మారిపోయాయి. సీనియర్ నేతలు కొత్తగా వచ్చిన వారిని పట్టించుకోవడం లేదని, వారిని పార్టీలో కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం చేయడం లేదని అసంతృప్తి వ్యక్తమవుతోంది. మేము పార్టీ కోసం శ్రమించాం కానీ ఇప్పుడు పక్కన పెట్టేస్తున్నారు అని పార్టీలో చేరిన కొత్త నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు కొత్త నాయకులను పట్టించుకోకపోవడంతో వారు పార్టీలో చురుకుగా పాల్గొనడం లేదని ప్రచారం జరుగుతుంది. దీంతో బీఆర్ఎస్ నుంచి వచ్చిన నేతల పరిస్థితి అగమ్మగోచరంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో కేవలం ఒకరిద్దరు మాత్రమే చక్రం తిప్పడంతో మిగితా వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని ప్రచారం జరుగుతుంది. పార్టీలో చురుకుగా ఉన్నప్పటకి కూడా తమను పక్కకు పెట్టడం ఏంటని కొందరు నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ పార్టీలో ఓ ముఖ్య నాయకుడిని నచ్చక మెచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరితే ఇక్కడ కూడా ప్రాధాన్యత కరువు అయ్యిందంటూ బహిరంగంగా పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. అసంతృప్తిగా ఉన్న నాయకుల రాజకీయ భవిష్యత్తు ముమ్ముందు ఏ పార్టీ వైపు వెళ్తుందో వేచి చూడాల్సిందే.

### ఎన్నికల కోడ్ కూసినా..
# అధికారులు మేల్కొనలే!

ఎన్నికల ప్రవర్తన నియమాలు గాలికి






మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి ఐదు రోజులు గడుస్తున్నా అధికారులు ఇంకా మేల్కొనలేదనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల కోడ్ అమలులో ఉండగా శిలాఫలకాలు, రాజకీయ నాయకుల ఫొటోలు కనిపించకూడదు. సెప్టెంబర్ 29న ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఎన్నికల నిబంధనలు బేఖాతర్ చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రారంభోత్సవం, సీసీ రోడ్డు నిర్మాణంకు సంబంధించిన శిలాఫలకాలు మూసి వేయకుండా ఉంచారు. మండలంలో ఎన్నికల కోడ్ అమలు జరగడం లేదని తెలుస్తుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన కానీ, అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన నాగారం మున్సిపల్..!

▶ రాంపల్లి-చర్లపల్లి రహదారి వెంబడి అనుమతుల్లేకుండా ఇండస్ట్రియల్ షెడ్లు ▶ ల్యాండ్ కన్వర్షన్, హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం ▶ అదనపు కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్,04): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా రాంపల్లి నుండి చర్లపల్లి వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన అనుమతులు లేకుండా, అలాగే మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఇండస్ట్రియల్ షెడ్లు వరుసగా నిర్మాణం అవుతున్నాయి. ప్రజల అభిప్రాయం ప్రకారం పట్టణ ప్రణాళిక విభాగం, మున్సిపల్ అధికారులు ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మిగతా 2లో

# ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తా

–ఇంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితమిచ్చిన చేవెళ్ల ప్రజలు : మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): చేవెళ్ల ప్రజలు ఇంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చారని, ఈ ప్రాంత ప్రజలకు తమ కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

# ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం



చేవెళ్లలో నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ

**మొదటిపేజీ తరువాయి...** దివంగత నేత ఇంద్రారెడ్డి 71వ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మాజీ హోంశాఖ మంత్రి ఇంద్రారెడ్డి విగ్రహానికి, మండలంలోని కౌకుంట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి సమాధిపై కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, చేవెళ్ల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తమ కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. తరాలు మారిన యుగాలు గడిచిన ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు. రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల గడ్డ ప్రజలను ఎప్పుడు మార్చిపోలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల మాజీ ఎంపీపీలు మంగలి బాల్‌రాజ్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచులు వనం మహేందర్‌రెడ్డి, అంజయ్య,బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి చటరి దశరథ్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగా శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్‌రెడ్డి,మండల కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు మంగలి యాదగిరి, మాధవ్‌గౌడ్, మాణిక్యరెడ్డి, నాగుల్, శేరి దర్శన్, శేరి రాజు, రాంప్రసాద్, దండు సత్తి, వెంకటేష్, మాధవ్‌రెడ్డి, శివకుమార్, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన నాగారం మున్సిపల్..!







**మొదటిపేజీ తరువాయి...** మున్సిపల్ కమిషనర్ అజమాయిషీ లేకపోవడమే ఈ అక్రమాల విస్తరణకు ప్రధాన కారణమని పలువురు స్థానికులు విమర్శిస్తున్నారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండా ఇండస్ట్రియల్ షెడ్లు రాంపల్లి ప్రాంతం ప్రధానంగా మాస్టర్ ప్లాన్‌లో గృహ నిర్మాణాలకు కేటాయించిన జోన్ గానే ఉంది. అయితే, అక్కడ ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే ఇండస్ట్రియల్ షెడ్లు వెలుస్తున్నాయి.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సుమారు 300 గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేయాలంటే హెచ్‌ఎండీఏ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ) అనుమతి తప్పనిసరి. కానీ డబ్బుల ప్రభావానికి లోనై ఆ అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.పట్టణ ప్రణాళిక అధికారులు, మున్సిపల్ సిబ్బంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ, పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.జెఎన్ఎన్‌యూఆర్ఎం (పేదల కోసం ప్రభుత్వ కాలనీ) స్థలాలపై కబ్జా! రాంపల్లి దాయరలోని జెఎన్ఎన్‌యూఆర్ఎం (పేదల కోసం ప్రభుత్వ కాలనీ)లో పేదల భవిష్యత్ అవసరాల కోసం వదిలిన సుమారు అర ఎకరం స్థలాన్ని కొంతమంది అక్రమంగా ఆక్రమించి, రోడ్లు వేసి, నిర్మాణాలు ప్రారంభించినట్లు సమాచారం.

ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన స్థలాన్ని ఇలా అధికారుల కంటికి కనిపించనట్టు కబ్జా చేయడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది.

ప్రజల డిమాండ్: అధికారులు ఫీల్డ్‌లోకి రావాలి అక్రమ నిర్మాణాల గురించి తెలుసుకునేందుకు ప్రజలు మున్సిపల్ అధికారులను సంప్రదించినా, వారు ఫోన్‌కూడా లిఫ్ట్ చేయడం లేదని స్థానికులు వాపోయారు.దీనిపై జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ రాధిక గుప్తా స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకొని కాలనీ స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ ప్రజలు విజ్ఞప్తి చేశారు.ప్రజల అభిప్రాయం:

"ల్యాండ్ కన్వర్షన్ లేకుండా, హెచ్‌ఎండీఏ అనుమతి లేకుండా షెడ్లు నిర్మించడం చట్ట విరుద్ధం. అధికారుల మౌనం ఈ అక్రమాలకు బలమిస్తోంది. వెంటనే విచారణ జరపాలి."ే స్థానిక నివాసులు

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా శ్రద్ధాంజలి

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): పట్టోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన స్వర్ణ స్మృతులకు పలువురు నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, భీమిడి జంగారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాసేవలో అహర్నిశలు శ్రమించి ప్రజల హృదయాలలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న ఇంద్రారెడ్డి సేవలు మరవలేనివని తెలిపారు. ఆయన ప్రజా జీవన విధానం, నాయకత్వ గుణాలు ప్రస్తుత తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని రామిరెడ్డి పేర్కొన్నారు. ఇంద్రా రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో తాము నడుస్తామని తెలిపారు.



# కొడుకు చేతిలో తల్లి హతం



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసి ఒకింటి వాడిని చేసిన తల్లిని ఏ మాత్రం కనికరం లేకుండా కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ దారుణం మండలంలోని ఆరుట్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆరుట్ల గ్రామానికి చెందిన మానుపాటి ఐలమ్మ సౌమయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉండగా, అందరి పెళ్లిలు చేశారు. తల్లి ఐలమ్మ కులవృత్తి అయినటువంటి గంపలు అల్లికలు పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె పెద్ద కొడుకు శ్రీకాంత్ (34)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గత కొంత కాలంగా మద్యానికి బానిసైన శ్రీకాంత్ డబ్బు కోసం తల్లితో తరుచూ గొడవపడేవాడని స్థానికులు తెలిపారు. శుక్రవారం రాత్రి కూడా మద్యానికి డబ్బులు ఇవ్వాలని అడగడంతో తల్లి ఇవ్వకపోవడంతో అప్పటికే అతిగా మద్యం సేవించి ఉన్న శ్రీకాంత్ కోపాద్రిక్తుడై తల్లిని ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. దీంతో రక్తపు మడుగులో పడిఉన్న ఐలమ్మను గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గుట్టంపల్లిలో ఘనంగా రావణ కాష్టం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆక్టో. బర్:3): మండల పరిధిలోని గుట్టం పల్లి లో విజయ దశమి సందర్భంగా జమ్మి పూజల అనంతరం రాత్రి రావణ కాష్టం గుట్టం పల్లి నవాశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారని సంగ సభ్యులు తెలిపారు. స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్, సిబ్బంది గట్టి బందబస్తు మధ్యన ఈ రావణ కాష్టం గుట్టం పల్లి లో ఘనంగా జరిగింది అని వారు తెలిపారు.గుట్టం పల్లి లో ప్రతిష్టించిన దుర్గా మాత ను నేడే నిమజ్జనం చేయడం జరుగతుందన్నారు. ఈ అమ్మవారిని అలంపూర్ లో నీ జోగులాంబ ఆలయం వద్ద దగ్గర అమ్మవారిని నిమజ్జనం చేయడం జరుగతుంద నీ నవ శక్తి యూత్ సభ్యులు తెలిపారు.

## కొత్త డీజీపీకి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు

-"లక్డి కా పూల్ డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన దంపతులు"
-"ప్రజా భద్రతలో నూతన శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): హైదరాబాద్‌లోని లక్డి కా పూల్ డీజీపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బి ఎం సి మాజీ మేయర్ చిగింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు, ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో శివధర్ రెడ్డి మరింత విజయవంతంగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన డీజీపీ ఆధ్వర్యంలో పోలీసు వ్యవస్థలో సరికొత్త సంస్కరణలు, సమర్థవంతమైన పాలన అమలు కానుందని, రాష్ట్రానికి ప్రతిష్టను తీసుకువస్తారని దంపతులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై బాధ్యత లేని ప్రజలు




మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 4 మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ కాలనీలోని రోడ్డు నెంబర్ 12 వద్దా మున్సిపాలిటీ వారు చెత్త వేయరాదు అని బోర్డు ఏర్పాటు చేసిన చోటనే, ఇక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయి చెత్త వేయడం నేరం అని ఏర్పాటు చేసిన బోర్డు వద్దనే ప్రజలు బాధ్యతారహితంగా చెత్త వేయడం, పారిశుద్ధ్య నిర్వహణపై ఎవరికీ పట్టింపు లేదని చెత్తకుండీలను కాదని బహిరంగంగా చెత్తను రోడ్లపై పడవేయడం ప్రజలు తమ బాధ్యతను విస్మరించడమేనని అర్థమవుతుంది. ప్రజలు చెత్తను విధిగా చెత్తకుండీలో, లేదా చెత్త సేకరించే సిబ్బందికి అందజేయాలని కానీ అలా కాకుండా తమకేమీ పట్టింపు లేదన్నట్టుగా ఇస్తా రాజ్యాంగ ఖాళీ ప్రదేశాల్లో పడవేస్తున్నారు అలా పడవేయడం సరికాదని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. అయితే అలా చేసే వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అధికారులు ఆ దిశగా కృషి చేయాలని కొందరు కోరుతున్నారు. అన్ని పనులు ప్రభుత్వమే చేయాలని తాము మాత్రం తమకు నచ్చినట్టుగా ఉంటామని, ప్రజలు వ్యవహారసరళి ఉండడం సరికాదని, ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా తమ పరిసరాలను,తమ కాలనీలను, తమ పట్టణాన్ని, పరిశుభ్రంగా ఉంచుకున్న ఇప్పుడే ఈ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలవాని ప్రజలు తెలుసుకోవాలి. చెత్త అనేది మానవ మనుగడకు పెను సవాలుగా పరిగణించిందని దానిని ప్రజల్లో అవగాహన కల్పించడం వల్ల అధికారులు ఈ సమస్యపై ప్రజలను భాగస్వాములుగా మార్చినప్పుడే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ఈ సమస్యపై ప్రజలను చైతన్యపరిచినప్పుడే చెత్త సమస్య తొలగిపోతుంది.

# రోడ్డుపైనే భారీ వాహనాల నిలుపుదల

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు



మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 4 ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఒక ప్రైవేటు కంపెనీ కి సంబంధించిన భారీ వాహనాలను రోడ్డుపై నిలపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. రాత్రి సమయంలో చిమ్మ చీకట్లో రోడ్డుపై నిలిపిన వాహనాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని,కంపెనీ వారు వారికున్న స్థలంలో బారిషడ్లు నిర్మించడంతో కంపెనీ వాహనాలు నిలపడానికి ఎలాంటి స్థలం లేకపోవడంతో వాహనాలు పూర్తిగా రోడ్డుపై నిలపడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున కంపెనీ వారు వాహనాల పార్కింగ్ కి స్థలం కేటాయించాలని ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా చూడాలని మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జనావాసాల మధ్య బాక్స్ క్రికెట్ మైదానం నిర్మాణం..!


### ... తక్షణమే ఆపాలని ఓం విహార్ కాలనీ వాసుల ఆవేదన





మేడిపల్లి,మేజర్ న్యూస్, (అక్టోబర్ 4): మేడిపల్లి మండలంలోని ఓం విహార్ కాలనీలో జనావాసాల మధ్య అక్రమంగా బాక్స్ క్రికెట్ మైదానం నిర్మాణం జరుగుతుండటంపై స్థాని కులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్‌కి, మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని కాలనీ వాసులు తెలిపారు. శనివారం రోజు కాలనీ వాసులు పేర్కొన్న వివరాల ప్రకారం ం "మా ఇళ్లకు దగ్గరగా బాక్స్ క్రికెట్ మైదానం నిర్మిస్తున్నారు. ఎక్కడెక్కడినుంచో కొత్తవారు వచ్చి పగలు, రాత్రి క్రికెట్ ఆడుతుంటారు. దీని వల్ల మా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వ్యక్తిగత జీవనశైలికి భంగం కలుగుతోంది" అని పేర్కొన్నారు. సాధారణంగా జనావాస ప్రాంతాల్లో ఇలాంటి వాణిజ్య క్రీడా నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరని, ఇది పూర్తిగా అక్రమ నిర్మాణంగా జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే గత సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశామని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని నిర్మాణాన్ని తక్షణమే ఆపాలని" కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

### వజ్రేష్ యాదవ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ను అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేమూరి విష్ణు గౌడ్ లు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్సీ, ఎస్టీ , పోక్సో కేసు పై సంగం కలాన్‌లో విచారణ చేపట్టిన డిఎస్పి బాలకృష్ణారెడ్డి

### 11 మందిని విచారించిన పోలీసులు





వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్( అక్టోబర్ 4): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగెం కలాన్ గ్రామంలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకొనగా గాయాల పాలైన వ్యక్తి ఫిర్యాదు మేరకు శనివారం సంగం కలాన్ గ్రామంలో సాయంత్రం ఏడు గంటలకు తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి విచారణ చేపట్టారు. అనంతరం11 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసు పోక్స్ కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై రాథోడ్ వినోద్ పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 4 ): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ కొడంగల్ మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి శనివారం దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, రమేశ్‌బాబు, నర్మద కిష్టప్ప, సముద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ టీచర్స్ కాలనీలో విషాదం



### "అమెరికా కాల్పుల్లో తెలుగు యువకుడు చంద్రశేఖర్ మృతి.. కుటుంబంలో తీవ్ర విషాదం"

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): హైదరాబాద్‌లోని మీర్‌పేట్ టీచర్స్ కాలనీలో నివసిస్తున్న కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అమెరికా టెక్సాస్ రాష్ట్రం డెల్టాన్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు యువకుడు పోలే చంద్రశేఖర్ (35) దుర్మరణం పాలయ్యాడు. చంద్రశేఖర్ అమెరికాలో గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ నల్లజాతీయుడు ఆకస్మికంగా కాల్పులు జరపడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ దారుణ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మిగిలి తీరని దుఃఖంలో మునిగిపోయారు. మీర్‌పేట్ టీచర్స్ కాలనీ అంతటా విషాద వాతావరణం నెలకొంది. తెలుగు అసోసియేషన్ నాయకులు, స్థానిక భారతీయ సంఘ ప్రతినిధులు అక్కడి పోలీసు అధికారులతో సంప్రదించి దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితుడిని త్వరగా పట్టుకోవాలని కోరారు.ప్రజల సేవలో కష్టపడి జీవిస్తున్న యువకుడి మరణం పట్ల స్నేహితులు, పరిచయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): కందుకూరు మండల మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి జన్మదిన వేడుకలు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు,సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి.శనివారం ఉదయం నుండే జంగారెడ్డి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి మండలంలోని నాయకులు, యువకులు భారీగా తరలివచ్చి పుష్పగుచ్చాలు, గజమాల, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తరలివచ్చి జడ్పీటీసీ జంగారెడ్డిని శాలువాతో సన్మినించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణనాయక్, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి,పీఏసీఎస్ పీఐసీ చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కెఎల్‌ఆర్ మాట్లాడుతూ... రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని నిండునూరేళ్ళు జీవించాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, సురేందర్,రాణప్రతాప్‌రెడ్డి, సోలిపేట అమరేందర్‌రెడ్డి, సరికొండ పాండు, ఆనేగొని పాండుగౌడ్, సురసాని వీరారెడ్డి, జగన్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, లచ్చా నాయక్,గొరిగె రాజు, ఎస్.గోపాల్‌రెడ్డి,ఎస్. జైపాల్‌రెడ్డి, చిర్ర సాయిలు, మూల హన్మంత్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, జగదీష్, హర్షవర్ధన్‌రెడ్డి, కత్తుల వెంకటేష్, వేణు, గాదె కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి పట్టా పొందిన మురళీనాయక్‌కు ఘనసత్కారం

### సత్కరించి అభినందించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూద్యనాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన కె.హెచ్ మురళినాయక్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్‌లో పిహెచ్‌డి పూర్తిచేసి డాక్టరేట్ పొందారు. సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన మురళినాయక్ చిన్నతనం నుండే విద్యపట్ల మక్కువ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగి ప్రస్తుతం, ఆయన తెలంగాణలోని ప్రముఖ కళాశాలలలో ఒకటైన షహాబాద్‌లోని వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు మురళినాయక్ డాక్టరేట్ సాధించడం పట్ల శనివారం మైసిగండిలో ఆయనను భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూద్యనాయక్, కాంగ్రెస్ సీనియర్‌నేత జవహర్‌లాల్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌గౌడ్,స్థానికులు పూలమాలలు,



శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అమృ నాయక్, పాండు నాయక్, తులసిరాం నాయక్, తారాసింగ్ నాయక్, రాము నాయక్, శేఖర్, శివ శంకర్ గౌడ్, అశోక్ నాయక్, గుండు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ సన్నిధిలో డిసిసి అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): కడ్తాల్ మాజీ ఎంపిటిసి సభ్యులు, డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్‌నాయక్, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, మైసిగండి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని శ్రీనివాస్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాల్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పరామర్శ



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): నందిగామ మండల కేంద్రానికి చెందిన ఉత్తమ రైతు అవార్డుగ్రహీత, సీనియర్ కార్మిక నాయకులు జిల్లెల బాల్‌రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి పొందుతున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు శనివారం నందిగామకు చేరుకొని బాల్‌రెడ్డిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన అనారోగ్యంకు గల కారణాలు, ప్రస్తుత ఆరోగ్యపరిస్థితులను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని అదైర్యపడొద్దని, త్వరగా కోలుకుంటురని భరోసానిచ్చారు. ఆయన వెంట సీనియర్ టిడిపి నాయకులు, స్థానికులు ఉన్నారు.

# తెలంగాణ జాగృతి నియోజకవర్గం అధ్యక్షులుగా సత్యనారాయణ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 04): తెలంగాణ జాగృతి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీగా అందుగుల సత్యనాయణ నియమితులయ్యారు. ఈ మేరకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత శనివారం నియామక పత్రం అందించినట్లు సత్యనాయణ తెలిపారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పేదల పక్షాన నిలబడి పోరాటం చేయాలని జాగృతిలో బాధ్యలతో తీసుకున్న వారు సంస్థ ఆశయాలకు అంకితమై పని చేయాలని కవిత సూచించినట్లు సత్యనాయణ పేర్కొన్నారు.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04)ః బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంను బీజేపీ నాయకులు గౌండ్ల కృష్ణాగౌడ్, కరికె కృష్ణ, మాల నరేష్, ఎర్రోళ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# గుట్టంపల్లిలో దుర్గామాత నిమజ్జనం సందర్భంగా షాద్ నగర్ సిఐ, ఎస్ఐలకు ఘనంగా సన్మానం





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టొబరు:4): మండల పరిధిలోని గుట్టం పల్లి లో శనివారం నాడు రాత్రి సమయంలో దుర్గా మాత దేవి నిమజ్జోత్సవాల సందర్భంగా అమ్మవారి ప్రాంగణంలో వేలం పాట పాడిన గ్రామ నవ శక్తి యూత్ ఆధ్వర్యంలో వేలం పాటలో 2 లక్ష ల 35 వేల రూపాయల కు 9. అమ్మవారి పట్టు చీర లు వేలం పాటలో గ్రామ పెద్దలు తీసుకున్నారని నవ శక్తి యూత్ సభ్యులు తెలిపారు. ఈ నిమజ్జన కార్యక్రమం లో షాద్ నగర్ సి ఐ. శ్రీనివాస్, స్థానిక ఎస్ ఐ. విజయ్, మరియు సిబ్బంది గట్టి బందోబస్తు మధ్య నిమజ్జన కార్యక్రమం విజయవంతం జరిగింది అని వారు తెలిపారు. అనంతరం. సి ఐ. శ్రీనివాస్, ఎస్ ఐ. విజయ్ లకు నవశక్తీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు యు. శివకుమార్, నవీన్ గౌడ్, దేవేందర్ గౌడ్, కావాలి హారి, ఈ రని జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, పి కే. మల్లేశ్, పి కే. రమేశ్, సి కే. శ్రీనివాస్, ఎం. వేణు గౌడ్, ఎం. రవీందర్ గౌడ్, రంజిత్ గౌడ్, . సుబ్బులు, రమేశ్, పులి మద్ది గోపాల్, మహేశ్, బి, వెంకటయ్య, సి కే. శేకర్, సి కే. రాజు, నవీన్ రెడ్డి, కే. వెంకట్ రెడ్డి. యు. పాద్మయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అందుగుల మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన బండపల్లి రమేష్ జీవనోపాధి నిమిత్తం రంగారెడ్డి జిల్లా యంజాల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ శనివారం ఉదయం తీవ్రకడుపునొప్పితో బాధపడుతూ మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మృతుడి కుటుంబీకులను ఓదార్చి మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు 3వేల రూపాయలు, గ్రామనాయకులు మారుపాకుల రమేష్ 2500 రూపాయలతో పాటు సీత వెంకటయ్య వెయ్యిరూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబీకులకు అందజేసి భరోసానిచ్చారు. మృతుడి కుటుంబీకులను ఓదార్చినవారిలో మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్ , నాయకులు బండపల్లి అశోక్, సైదులు, శ్రీను, వెంకటయ్య, రవి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)గ్రామాలలో మందు బాబులకు బెల్టు షాపులు సరిపోవు అన్నట్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను అడ్డాలుగా చేసుకొని, మద్యం తాగి మందు ఖాళీ బాటిళ్లను పాఠశాల ఆవరణలోనే వదిలి వెళుతున్నారు.

వివరాల్లోనికి వెళితే కుల్కచర్ల మండల పరిధిలోని చింతల్ కుంట తండాలో ప్రాథమిక పాఠశాలలో కొంతమంది ఆకతాయిలు మద్యం బాటిళ్లను తెచ్చుకొని తాగి, సీసాలను అక్కడే వదిలి వెళ్లారు. మరికొన్ని సీసాలు పగులగొట్టారు. దసరా సెలవుల తర్వాత పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకొని పరిసరాలను చూసి విస్మయానికి గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న బిందెం గడ్డ తండా బూత్ అధ్యక్షుడు ధర్మా స్థానికులతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున ఆకతాయిలకు పాఠశాల అడ్డగా మారిందన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేసి ఆకతాయిలను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నేనవత్ శ్రీనివాస్, నేనవత్ మల్లేష్, మరియు విస్లావత్ గోపాల్ తదితరులు ఉన్నారు.



# ప్రజాసేవ చేసేందుకు సై..

▶▶ బిజెపి జెడ్పిటిసి అభ్యర్థి రేసులో గుడాల సునీత వెంకటేష్ ముదిరాజ్

▶▶ బిజెపి పార్టీ అధిష్టాన అండదండలు మాకే ఉన్నాయంటూ ప్రచారం..

▶▶ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తూ ప్రచారం చేసేందుకు సిద్ధం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04): ఈ నెలలోనే జడ్పీటీసీలకు రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికల తేదీలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో కుల్కచర్ల జెడ్పీటీసీ బీసీ మహిళ కోటాలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నామని కుల్కచర్ల మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ సతీమణి సునీత పేర్కొన్నారు. అధికారికంగా ప్రతిపాదనలు లేనప్పటికీ అధిష్టానం అండ ఉందంటూ మండలంలోని జోరుగా బిజెపి నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. సామాజిక స్పృహ అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడే నాయకురాలు రాజకీయ అనుభవం అంతగా లేకున్నా విద్యావంతురాలుగా సమాజం పట్ల అవగాహన ఉన్న తమకే అధిష్టానం మద్దతు లభిస్తుందని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు అవగాహన కల్పిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థిస్తామని చెప్పారు. ఏది ఏమైనాప్పటికీ సీనియర్ నాయకులను ఒప్పించి జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉండటం కత్తి మీద సాము వంటిదే అని పలువురు అనుకుంటున్నారు.

# తాండూరులో మద్యం బెల్టు షాపుల రగడ...

▶▶ బెల్టు షాపులపై భగ్గుమన్న ప్రజలు ▶▶ ఎక్సైజ్ ఆఫీసును ముట్టడించిన జనం

తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 04): తాండూరు మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి అని,వీటిని వెంటనే మూసి వేయాలని ప్రజలు ఆందోళన కు దిగుతున్నారు.ఎక్కడ చూసినా బెల్టు షాపుల రగడ కొనసాగుతోంది.ఇందులో భాగంగానే శనివారం నాడు తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరుకు చెందిన ప్రజలు ఆందోళనకు పూనుకొని తాండూరులోని సాయిపూర్ లో గల ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు.పాత తాండూరులోని తెలుగు గడ్డ ప్రాంతంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయని,దీంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బెల్టు షాపులను మూసివేయాలని గగ్గోలు పెడుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని,ఇదే ధోరణి కొనసాగితే ఎక్సైజ్ కార్యాలయానికి తాళం వేసి ముట్టడిస్తాం అని వారు పేర్కొన్నారు.దీంతో సిబ్బంది కలగజేసుకొని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో శాంతించారు.ఇదిలా ఉండగా పట్టణం పరిధిలోని కూకట్ రోడ్డు,గౌతాపూర్ రోడ్డు,కోనాపూర్ రోడ్,సాయిపూర్,మాణిక్ నగర్,పాత తాండూరు తోపాటు తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయని,తరచుగా రగడ జరుగుతూనే ఉంది.ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నోరుమెదపడం లేదు,ఇప్పటికైనా బెల్టు షాపులు మూసివేయడానికి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# ఎం చేద్దాం... ఎలా ప్లాన్ చేద్దాం...

▶▶ జెడ్పీ పీఠం దక్కించుకునేందుకు ఏలా ముందుకు వెళ్దాం ▶▶ 4 గురు మాజీ ఎమ్మెల్యేల భేటీ ▶▶ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

▶▶ వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో శనివారం మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి ,రోహిత్ రెడ్డిలు కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఒకరికొకరు జమ్మి పెట్టుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ప్రస్తుత రాజకీయాలు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైన సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు జడ్పీ పీఠాన్ని ఏ విధంగా కైవసం చేసుకోవాలో అని ప్లాన్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో వికారాబాద్ జెడ్పి పై బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని త్వరలో కలుస్తామని తెలిపారు.

# అడవి పందుల నుండి పంటలను రక్షించుకుందాం...

**రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే టి ఆర్ ఆర్**



పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 04). అడవి పందుల నుండి పంటలను రక్షించుకుందామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పంట పొలాల చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేయవద్దంటూ ఫారెస్ట్ అధికారులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ ...గ్రామాల్లోకి వచ్చి పంట పొలాలను పాడుచేస్తున్న అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని అన్నారు.పంట పొలాలను రక్షించేందుకు వేసిన విద్యుత్ కంచె రైతులనే బలి తీసుకుంటుందని,పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 మంది రైతులు పంటలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన కంచెకు బలి అయ్యారని తెలియజేశారు. తమ పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేసి పక్క పొలం రైతులకు కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారన్నారు. తమ పంట పొలాలకు కంచెలుగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి రైతులను బలి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. రైతుల పంట పొలాలను పాడు చేసే అడవి పందులు ఉన్న వివరాలను లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా ఏర్పాటు చేసిన (హంటర్) షూటర్ ద్వారా అడవి పందులను అంతం చేస్తున్నారని తెలియజేశారు. అడవి పందుల బెడద ఉన్న రైతులు మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా ఫార్మ్ పై సంతకం చేయించి అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్,భాస్కర్ రెడ్డి, శ్రీధర్, రహీం పటేల్, పెంటన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన షఫీ



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత మహే శ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ని నగరంలోని ఆమె నివా సంలో శని వారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శోభాయమానంగా దుర్గామాత నిమజ్జన శోభా యాత్ర



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ ఈశ్వర్ మందిర్ లో ప్రతిష్ఠించిన దుర్గామాత నిమజ్జన వేడుకలు డాక్టర్ రాజకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఉదయం దుర్గామాతకు డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి దంపతు లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దుర్గామాత శోభయాత్ర గ్రామ పురవీధుల గుండా శోభయామానంగా కొనసాగింది. శనివారం చండీ హెూమం పూర్ణాహుతి మహా మంగళ హారతి తదితర పూజలు చేపట్టారు. నిమర్జనం ఊరేగింపులో మహిళలు చిన్నారులు నృత్యాలు చేస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. జాజాపూర్ భజన మండలి మహిళా సంఘాల సభ్యులు భక్తులు నిమర్జనం వేడుకలు తిలకించేందుకు భారీ ఎత్తున తరలివచ్చి తమ భక్తిని చాటారు. ఈ సందర్భంగా గురు స్వామి డాక్టర్ రాజ కుమార్ మాట్లాడుతూ దుర్గా మాత ఆశీస్సులు ప్రతి ఒక్క రిపై ఉండాలని అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారిని రోజుకో రూపంలో అలంకరించామని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామంలోని యువ కులు మహిళలు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక చేయాలి బిజెపి మండల నాయకులు



**రేవల్లి సూర్య :** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రేవల్లి మండలలో స్థానిక ఎన్నికల ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల లిస్ట్ కొరకు సమీక్ష సమావేశం నిర్వచడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు ఎస్ బాలు నాయక్ ఆధ్వరంలో నిర్వహించడం జరిగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికల్లో మండలం లో ఎక్కువ స్థానాల్లో గెలుపొందాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మహిళా నాయకురాలు జ్యోతి, మండల ఇంచార్జి గంధ%శీ% ప్రవీణ్, రావడం జరిగింది. మండల నాయకులు వారిని సత్కరించారు. వారితో పాటు జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, మరియు రేవల్లి మండలం ఉపాద్యారాలు సరిత , మండల ఉపాధ్యక్షులు లింగస్వామి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, గిరిజన మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, జాములు పరశురామ బూత్ అధ్యక్షులు నరేష్ శ్రీశైలం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికల పీఓలకు శిక్షణ

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండలంలో జరగబోయే సెకండ్ ఆర్డినరీ సర్పంచ్ ఎన్నిక-2025కు సంబంధించి పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ప్రకటించారు. ఆయన శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం, శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 6వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో (జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్) నిర్వహించబడనుంది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు పోలింగ్ అధికారులు శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు. ఎన్నికల రోజు నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. అలాగే, శిక్షణకు అందరూ కచ్చితంగా సమయానికి హాజరుకావాలని ధనుంజయ గౌడ్ సూచించారు.

## సరిహద్దున పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు : ఎస్సై నవీద్




**కృష్ణ సూర్య న్యూస్ :** శనివారం నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని కర్ణాటక సరిహ ద్దు 167 జాతీయ రహదారి కృష్ణ నది బ్రిడ్జి వద్ద 24/7 పర్మినెంట్ చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసిన్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ జిల్లాలోకి అనధికార రవాణా, అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు చట్టవిరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారణకు చెక్ పోస్ట్ కీలకమన్నారు. పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటు ప్రతి అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనాలు వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచనలు సలహాలు ఎస్సై సూచించారు. అదేవిధంగా సీసీ కెమెరాలు లైటింగ్, 24 గంటలు షిఫ్టుల వారీగా పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేయడం జరిగిందన్ని ఎస్సై నవీద్ తెలిపారు.

## గద్వాల జిల్లాలో ప్రేమ, పెళ్లి పేరుతో ఖమ్మం యువతిని మోసం చేసిన కానిస్టేబుల్

**- గత కొన్ని రోజులుగా ఆ యువకుడు మరియు ఆ యువకుడి బంధువులతో పోరాడి ఆత్మహత్య చేసుకున్న ఖమ్మం యువతి**

**- కారకులైన చిన్నోనిపల్లి కానిస్టేబుల్ రఘు గౌడ్ ను వెంటనే అరెస్టు చేయాలి అంటున్న ప్రజా సంఘాల నాయకులు**



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోని పల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ రఘు గౌడు ప్రేమిస్తున్నా పెళ్లి చేసుకుంటానని ఖమ్మం కు చెందిన యువతితో కొన్నాళ్లు తిరిగి పెళ్లి చేసుకోమనే సరికి ముఖం చాటేయటంతో మనస్థాపం చెందిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. గట్టు పోలీసు స్టేషన్ పరిధిలోని చినోనిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రియాంక, చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన రఘు గౌడ్ అనే కానిస్టేబుల్ తో గత కొన్నేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉన్నట్లు, తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి రెండు నెలల క్రితం చిన్నోనిపల్లి గ్రామానికి రాగ, ఆ యువకుడు పెళ్లికి నిరాకరించడంతో అప్పట్లోనే గద్వాల జిల్లా పోలీసులను ఆశ్రయించింది. స్పందించిన అధికారులు ఆ వ్యక్తి పై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఆ రఘు గౌడ్ అనే వ్యక్తి జైల్లుకు వెళ్లి ఇటీవల బెయిలు పై విడుదల అయ్యాడు. అప్పటి నుంచి ఆ యువకుడి ఇంట్లోనే ఆ యువతి నివసిస్తోంది. మళ్ళీ ఇంటికి వచ్చిన రఘు గౌడ్ తో పెళ్లి ప్రస్తావన రాగా రఘు గౌడ్ పెళ్లికి నిరాకరించడంతో రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించింది. దీంతో గమనించిన స్థానికులు గద్వాల ఆసుపత్రిలో చికిత్స కు తరలించగా చికిత్స అనంతరం కొంత ఆరోగ్యం మెరుగైంది ఇంటికి వెళతానని హాస్పిటల్ నుండి తిరిగి ఆ గ్రామానికి చేరుకున్న ఆ యువతి శనివారం ఉదయం మృతి చెందింది. ఒక్కసారిగా ఈ ఘటనతో జిల్లా లోని ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఖమ్మం యువతి మృతిని ఖండించారు. కారకులైన వారిని వెంటనే శిక్షించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేశ్ నాగరాజు సురేష్ రంగస్వామి పరమేశ్ మునిస్వామి సురేష్ వికాస్ మాహనాయుడు నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతకు ఘనంగా సన్మానం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందిన సులోమాన్ (సుధాకర్) మీరా కుమారి దంపతుల కుమారుడు రాణా ప్రతాప్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పబ్లిక్ కమీషన్ సర్వీస్ గ్రూప్ 1 ఫలితాలలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన సందర్భంగా అదేవిధంగా అదే గ్రామానికి చెందిన విద్యార్థి బస్వరాజ్ తండ్రి అగ్గి సంటెన్న ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో మాజీ జడ్పీటీసీ పటేల్ ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, తాటికుంట చంద్రశేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,గ్రామస్థులు కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. గ్రామ అంబేడ్కర్ జ్ఞాన కేంద్రం అభివృద్ధి కై పటేల్ ప్రభాకర్ రెడ్డి పదివేల రూపాయల ను కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మన గ్రామం నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రాణా ప్రతాప్ అందరికీ ఆదర్శం,విద్యార్థి బస్వరాజ్ ఎంబీబీఎస్ సీట్ సాధించడం గ్రామానికి,మండలానికి ఆదర్శం అని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు రాణా ప్రతాప్ సింగ్‌ని, బస్వరాజ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థంచేసుకొని, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చదువు ద్వారానే ఈ సమాజం మారుతుందని, చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దేవన్న,ఉపాధ్యక్షుడు వెంకటన్న,మాజీ గ్రామ అధ్యక్షుడు బొల్లెద్దుల కృష్ణ,మాజీ ఉపాధ్యక్షుడు బుడ్డన్న,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తోటబాయి తిమ్మారెడ్డి,మాజీ సర్పంచ్ భగవంతు, కోటీశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్, బుచ్చిరెడ్డి, కిషోర్, దావీదు, అంజనేయులు, సుధాకర్, దేవసహాయం ,ఏసేపు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలోని విభాగాలను పరిశీలించిన ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పోలీసులు పారదర్శకంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ అన్నారు. శనివారం ఎస్పీ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని వివిధ విభాగా లను ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, ఎంటి,ఆర్ ఐ స్టోర్ తదితర ఆఫీస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభా గంలో జరుగుతున్న పనితీరును వివరంగా పరిశీలించి, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ విధి విధానాలను పరిశీలించారు. ప్రతి ఆఫీసు లో (5ఎస్) రికార్డుల క్రమ పద్ధతి నీ ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని జిల్లాలో ని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజాసేవలో క్రమశిక్షణ, పార దర్శకత సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్య తతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకే తిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటా మని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి రియాజ్ హూల్ హాక్,ఆర్ ఐ. నరసింహ, ఎస్సై లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత విగ్రహం నిమజ్జనం



**లింగాల, సూర్య న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లింగాల మార్కెట్‌లో ప్రత్యేక మండపంలో కొలువుతీరి పూజలు అందుకున్న దుర్గామాతను శనివారం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి శనివారం లింగాల శివారులోని చేరువులో నిమజ్జనం చేశారు. దుర్గామాతకు అలంకరించిన ఆభరణాలు, వస్త్రాలు, గాజులు వేల వేశారు. అమ్మవారి శోభయాత్రకు మహిళలు బొడ్డెమ్మలు, యువకుల కోలాటాలు, అందరిని అలరించాయి. మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గామాత ప్రతిమను ప్రధాన వీధుల గుండా ఊరేగించి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## రాత్రి సమయంలో బారికేడ్ ఢీకొని యువకుడు మృతి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బారికేడ్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మరికల్ మండలం మాధవరం గ్రామానికి చెందిన మ్యాదరి కురుమూర్తి (32) కోళ్ల దాబా నుంచి గ్రామానికి వెళుతుండగా మరికల్ సబ్ స్టేషన్ వద్ద బారికేడ్ ను ఢీ కొట్టి కిందపడ్డాడు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.

## పార్టీని కష్ట కాలంలో కొందరు భుజాలమీద మోస్తే

# అధికారం వచ్చాకా అనుభవించేది మరి కొందరా?

- కార్యకర్తల అనుమానాలు.
- చేసిన పనికి న్యాయం లభించేనా?


కాంగ్రెస్ పారీటమాజి అధ్యక్షుడు యు.రవిందర్


బిఆర్‌యస్ పార్టీమాజీ అధ్యక్షుడు సురేశ్



భాజాపాపార్టీ మాజీ అధుడు మల్లేశ్‌యాదవ్,)

మర్పల్లి మేజర్‌న్యూస్ మర్పల్లి (అక్టోబర్04)పార్టీలు అధికారాలు లేక,కష్టకాలంలో,పార్టీ ని తమ భుజాలపై మోస్తూ పార్టీ బాగోగుల గురించి ఆహర్నిశలు కృషి చేసి,పార్టీ భలోపేతానికి కష్టించిన పార్టీలు అధికారాలు పొందిన తర్వాత వారికి పదవుల నుండి తప్పించి వారికి నిరాశ నిస్పృహలకు గురిచేయడం ఎంత వరకు న్యామనీ కొందరు పార్టీ కార్యకర్తలు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూన్నారు. మర్పల్లి మండలంలో ప్రధాన పార్టీలు మూడు పోటా పోటిగా కొనసాగగా,రెండు పార్టీలు మాత్రం మండల స్థానిక సంస్థలలో తమ ఉనికిని చాటుకుంటు వస్తూన్నారు.కాంగ్రెస్,బిఆర్‌యస్ పార్టీలు లోకల్ బాడి ఎన్నికలలో తమ తమ ఉనికిని చాటుకున్నారు.గతపది సంవత్సరాలుగా ఏకదాటిగా బిఆర్‌యస్ పార్టీ అధికారం పొందడంతో అటు,కాంగ్రెస్,కాని,ఇటు బిజేపి కాని అధికారం లేకున్నా స్థానిక సంస్థలు సైతం బిఆర్‌యస్ కైవసం చేసుకున్న తమ పార్టీల సిదాంతం కొరకు కాంగ్రెస్,బిజేపిల మండల స్థాయి నాయకులు పార్టీలను వదలకుండా తమ శాయాశక్తిగా పార్టీల భలోపేతానికి కృషి చేస్తూముందకు సాగారు తప్పా వారి పార్టీలను వీడక పార్టీలను భలోపేతం చేశారు.అటు బిఆర్‌యస్ పార్టీ సైతం మండలంలో అంతతం ప్రాధాన్యం సంతరించుకుని ఉండగాపార్టీని అంటుపెట్టుకుని మండల ఎంపిపి పీఠం సైతం సైవసం చేసుకునే స్థితికి పార్టీఅధ్యక్షుడు కృషి చేశారు.మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గత పది పంవ్తసరాలు ఏలాంటి అధికారం లేకున్నా పార్టీ భలోపేతానికి కృషిచేస్తూ ముందుకు నడిపిని ఉప్పరి రవిందర్‌నేడు మర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తూ మండల ఎంపిపి,జడ్పీటీసి పీఠం సైతం కైవసం చేసుకోవడానికి సిద్దంగా ఉందనీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం పొంద గానే కొత్త,కొత్త నాయకులు వస్తూవారికి అధికారాలు దూరం చేశారనీ కొందరు పార్టీలకార్యకర్తలు గుసగుస లాడుకుంటూన్నారు.ఇక బిఆర్‌యస్ పార్టీ మండలంలో వెనకబడి ఉండగా,పార్టీ అధ్యక్షునిగా పంచలింగాల్ గ్రామానికి చెందిన సురేశ్,జిల్లా గ్రంథాలయా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి సహాయ సాకారాలతో పార్టీని మరింత భలోపేతం చేసి మండల ఎంపిపి,జడ్పీటీసి పదవులు సైతం బిఆర్‌యస్ కైవసం చేసుకునూలా పార్టీని భలోపేతం చేశారు. ఇక పార్టీ భలోపేతం కాగానే అధ్యక్ష పదవిని మార్పు చేశారనీ కొందరు బిఆర్‌యస్ పార్టీ కార్యకర్తలు పేర్కోంటున్నారు.ఇక బాజాపా పార్టీ మర్పల్లి మండలంలో పూర్తిగా వెనక బడి ఉండేది కనీసం కార్యకర్తలు కూడా సక్రమంగా లేకున్నా గత 20 సంవత్సరాలుగా పార్టీని అంటు పెట్టుకుని ఉంటూ భాజాపా పార్టీ భలోపేతానికి కృషిచేసిన బన్నే మల్లేశ్‌యాదవ్,గత ఎంపిఎన్ని

కలలో మర్పల్లి మండలంనుండి అత్యధిక మెజార్టి తెవడానికి ఎంతో కృషిచేశారనీ ఇక దేశంలో,భాజాపా అధికారం మర్పల్లి లో ,చేవేళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి గెలు పొందగా భాజాపా మండల పార్టీ అధ్యక్షునిగా మార్పు చేయడం ఎంత వరకు సమంజసమనీ కొందరు ఆయా పార్టీల భాజాపా నాయకులు,కార్యకర్తలు విమర్శిస్తూన్నారు.దీనికంతటి కి కారణం మల్లేశ్‌యాదవ్ బీసీగా ఉండడమే కారణామా అని కొందరు భాజాపా కార్యకర్తలు పేర్కోంటున్నారు.ఇక మూడు ప్రధాన పార్టీల నాయకులు తమకు మండల ఎంపీపీ,జడ్పీటీసిలలో స్థానం కలించాలనీ వారు కోరుతున్నట్లు విశ్వనీయా సమాచారం.

## సీఎం రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన దోమ మండల యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ గ్రామానికి చెందిన దోమ మండల యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో భారి మెజార్టీ సాధించాలి

- వికారాబాద మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
- ప్రతి కార్యకర్త ఓ సైనికుడు కావాలి
- గెలుపే లక్ష్యంగా ఉద్యమించాలి



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్04)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పోరాడి గెలుపే లక్ష్యంగా ఉద్యమించాలనీ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామా నికి చెందిన బిఆర్‌యస్ నాయకులు,కార్యకర్తలు మాజీ సర్పంచ్ ఇందిరఅశోక్ ఆద్వర్యంలో శనివారము బిఆర్‌యస్ జిల్లా అధ్యక్షుడవికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను దసరా పండుగ సందర్బంగా ఆయన నివాసంలో కలిశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ పటిష్టతకు రాష్ట్ర రాజకీయాలను శాశించాలంటే పునా దులనీ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పోరాడి విజయం సాధించాలనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇంది రఅశోక్,మాజీ ఉపసర్పంచ్ మోఁజ్ నాయకులు రవి,అంజయ్యఅశోక్, షఫి,శంకర్, ఆసీఫ్, భాలేష్, సుభాష్, జానీచింటూ,తదితరులు పాల్గోన్నారు.

## డంపింగ్ యార్డ్ చెత్తకుప్పల తొలగింపు పనుల పర్యవేక్షణ

### ఎమ్మెల్యే చొరవ - అధికారుల వేగవంతమైన చర్యలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తకుప్పలను శనివారం తొలగించే పనులను మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా మారిన చెత్తకుప్పల సమస్యను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానందం ఆధ్వర్యంలో చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సమస్య పరిష్కారంలో చొరవ చూపిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మున్సిపాలిటీ సూపర్వైజర్ గాంధారి అశోక్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఢీకొట్టిన బైక్

### తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి

కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్ 4): రోడ్డు దాటుతున్న ఓ వృద్ధురాలు బైక్ ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు వివరాలు వెల్లడి చేస్తూ, గత శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో, కీసరలోని వెంకట సాయి థియేటర్ ఎదుట రోడ్డు దాటుతున్న శుగురా బాయి గణపత్ ఇంగోలే (65) అనే వృద్ధ మహిళను, కీసర నుండి ఈసీఐఎల్ వైపు వెళ్తున్న బైక్ (నంబర్: %ూ 08 +ు% 4172) ఢీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

ఈ ఘటనపై కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు.

## మహబూబ్ సబ్ దర్గా ఉత్సవాలు నిర్వహించిన గ్రామ పెద్దలు సుదర్శన్ రెడ్డి



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్( అక్టోబర్ 04): తాండూరు మండల పరిధిలోని చంద్రవంచ గ్రామం పరిధిలోని మై సాబ్ జాతర మై సాబ్ దర్గా జాతర ఉత్సవాలు శని వారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్నగర్ ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు భక్తిని చాటుకున్నాడు. కులమతాలకు అతీతంగా మండల పరిధిలోని చిట్టి ఘనపూర్ కరన్ కోట్, మిట్ట బాసుపల్లి గుంట బాసుపల్లి గ్రామాల ప్రజలు సరదా దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## కీసరలో ఆటో పార్కింగ్ వివాదం ఘర్షణగా మారింది

### ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత - ప్రజా శాంతి భంగం - పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి

కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్ 4): కీసర యంఆర్వో కార్యాలయం సమీపంలో ఆటో పార్కింగ్ వివాదం తీవ్రరూపం దాల్చి ఘర్షణకు దారితీసింది. నికీతా రెస్టారెంట్ పక్కన ఉన్న వెంచర్ వద్ద శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో రెండు వర్గాలు పరస్పరం తగాదా పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకునే ప్రయత్నం చేశాయి.కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం ు ఈ ఘర్షణలో ముద్దం శ్రీశైలం, ముద్దం మల్లేష్, ముద్దం వెంకటేష్, మచాని రాజు, అలాగే బర్షిగూడా నివాసితులు శ్రవణ్, తేజ గౌడ్, మణికంఠ, డి.జె. నరేష్, గోపీ, నిఖిల్, సాయి ప్రసాద్, రుద్రా టీమ్ వంశీ ఒకవైపు ఉండగా, మరోవైపు దందుగుల గణేశ్ అనుచరులు ు దందుగుల రవి, వేణుల సొమశంకర్, వేణుల నందకిషోర్, సమగల్ల అరవింద్, సమగల్ల జగదీశ్, దందుగుల దినేష్, దందుగుల మనోజ్ ఉన్నారు. ఆటో పార్కింగ్ స్థలంపై జరిగిన వాగ్వాదం కొద్దిసేపులోనే తీవ్రరూపం దాల్చడంతో స్థానికులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న వెంటనే కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను నియంత్రించి పరిస్థితిని సర్దుబాటు చేశారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ, "ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే ప్రయత్నం ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. వివాదాలు ఏర్పడినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలి," అని హెచ్చరించారు. ఈ ఘటనలో ఇరువర్గాలపై %దీమీ% 194(2) సెక్షన్ కింద కేసు నమోదు చేసి, వారిని కీసర తహసీల్దార్ (%వీ=ూ%) ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

### అనంతగిరిపల్లిలో ఘనంగా శ్రీ అనంతపద్మనాభ స్వామి ఊరేగింపు కార్యక్రమం







వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ఃఅనంతగిరిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ అనంత పద్మనాభస్వామి ఊరేగింపు ఉత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. శనివారం ఆలంపల్లి నుండి అనంతగిరిపల్లి గుండా అనంతగిరి గుట్టకు స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామానికి స్వామి వారి రాకతో అనంతగిరిపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. గ్రామంలో ఘనంగా స్వామి వారి ఊరేగింపు చేయడంలో గ్రామ పెద్దలు, యువకులు ప్రధాన పాత్ర పోషించారు.

## పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఐనాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఈడిగి ఆశన్న గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా ఐనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిగి పట్టణంలో ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా ఐనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జెడ్పీ చైర్మన్ రేసులో సంతోష్ కుమార్?



▶▶ కొత్తగ తెరపైకి వస్తున్న న్యాయవాది సంతోష్ ▶▶ రాహుల్ గాంధీ టీంలో పనిచేస్తున్న సంతోష్ కుమార్ ▶▶ జెడ్పీ చైర్మన్ పదవికి పెరుగుతున్న పోటీ

తాండూరు మేజర్ న్యూస్(అక్టోబర్ 04) వికారాబాద్ జిల్లా పరిషత్ జెడ్పీ ఛైర్మెన్ రేసులో కొత్తగా కోల్కుండా సంతోష్ కుమార్ అనే న్యాయవాది తెరపైకి వచ్చారు.సంతోష్ కుమార్ స్వగ్రామం దారూరు మండలం తరిగోపుల గ్రామం. సంతోష్ కుమార్ ఢిల్లీ లోని రాహుల్ గాంధీ టీంలో పనిచేస్తున్నారు.కొన్ని రాష్ట్రాల్లో యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా వ్యవహరించారు.అంతేగాక ఏఐసీసీ మెంబర్ మరియు ఫార్మర్ నేషనల్ జనరల్ సెక్రటరీ ఆఫ్ ఇండియన్ యూత్ కాంగ్రెస్,యూత్ వింగ్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి అయినప్పటికిని ప్రస్తుతం ఢిల్లీ లో ఉంటూ రాహుల్ గాంధీ టీంలో చురుకుగా పనిచేస్తున్నారు. ఆయన పేరు కాంగ్రెస్ పార్టీ పెద్దలు గోప్యంగా ఉంచి,ఇప్పుడిప్పుడే బయటకు చేస్తున్నట్లు తెలుస్తోంది.నిజాయితీగా వ్యవహరించే సంతోష్ కుమార్ పేరును కూడా పార్టీ పెద్దలు పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం.జెడ్పీ చైర్మన్ పదవి కోసం ఇప్పటికే తాండూరు ప్రాంతానికి చెందిన మురలీకృష్ణ గౌడ్,డాక్టర్ సంపత్ కుమార్,కొడంగల్ కు చెందిన ముద్దప్ప తోపాటు మరికొందరు పోటీ పడుతున్నారు.కొత్తగ సంతోష్ కుమార్ పేరు తెరపైకి రావడంతో అక్కడక్కడ చర్చ మొదలయ్యింది.కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర పెద్దలే సంతోష్ కుమార్ పేరును బయటపెడుతున్నట్లు తెలుస్తోంది.ఈ మేరకు తాండూరుకు చెందిన సూర్య ప్రతినిధి శనివారం రాత్రి సంతోష్ కుమార్ కు ఫోన్ లో సంప్రదించగా పలు విషయాలు వెల్లడించారు.

ఎప్పటి నుంచో తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నదని,ఇప్పుడు తాను యూత్ కాంగ్రెస్ లో పని చేస్తున్నానని వెల్లడించారు.ఢిల్లీ లోని రాహుల్ గాంధీ టీంలో కొనసాగుతున్నానని అన్నారు. తాను జెడ్పీ చైర్మన్ గా పోటీ చేస్తానని చెప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆదేశిస్తే అప్పుడు ఆలోచిస్తానని ఆయన తెలిపారు.తన విషయం రాహుల్ గాంధీ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసుకుంటారని సంతోష్ కుమార్ వెల్లడించారు.

## జెడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు.

# ఘనంగా మణికొండలో అలాయ్ బలాయ్....



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగర సంస్కృతికి అద్దం పట్టే ప్రపంచ ప్రఖాతి గాంచిన విజయ దశమి ఉత్సవాల తదనంతరం అలాయ్ బలాయ్ జరుపుకోవడం ఆనవాయితి. దీంట్లో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు అద్వర్యంలో అల్కాపూర్ టౌన్‌షిప్ ప్రో. జయశంకర్ పార్కు నందు జమ్మి పూజా అనంతరం మాయా జ్వాల ప్రదర్శన, ధ్వన్యనుకరణ, కోలాటం ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజేంద్రనగర్ బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తిక్‌రెడ్డితో పాల్గొని సంబురాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో

# ప్రభుత్వం వైఫల్యం

–మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 04): మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం పిల్లలకు శాపంగా మారిందన్నారు. తల్లిదండ్రులు పొలం పనులకు పోతే చిన్నారులు నీళ్ల కోసం కష్టాలు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాక బోరు నీళ్లు పట్టుకోవడం చాలా బాధాకరమన్నారు. ఉమ్మడి పాలన నీటి గోసను రేవంత్‌రెడ్డి పాలనలో మళ్లి చూస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటిలో నిర్లక్ష్యం వీడాలన్నారు.

# వైభవంగా దుర్గమాత శోభాయాత్ర



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 04):దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న దుర్గాదేవిని భక్తులు శనివారం సంప్రదాయంగా గంగమ్మ ఒడికి సాగనంపారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన శోభయాత్రలో డిజే పాటలు, యువతియువకుల ఆటపాటలు, కోలాటాలు భజన కీర్తనలతో ఊరేగించారు.

★కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమాత శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారి బంగారు ముక్కుపుడక, అమ్మవారి లడ్డు ఆలూరి గణేష్ లక్కి డ్రా ద్వారా దక్కించుకున్నారు.చీరలు,కలశం 76 వేల రూపాయలకు కాసోజు( వడ్ల) రాములు, కుమారులు జ్ఞానేశ్వర్ చారీ, సతీష్ చారీ వేలం పాటలో దక్కించుకున్నారు అనంతరం దుర్గమాతను విగ్రహాన్ని శోభయాత్రగా నిమజ్జనం తరలించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీని సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో: ఈ అక్టోబర్ నెలలో సదరం వైద్య శిబిరాలు

**దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి: సాంబ శివరావు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( అక్టోబర్,04): జిల్లాలో దివ్యాంగుల కోసం సదరం వైద్య శిబిరాలను ఈ నెలలో నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం. సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు మల్కాజ్ గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో జరుగనున్నాయి. శిబిరాలు అక్టోబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమై, అక్టోబర్ 31 వరకు కొనసాగుతాయి. ఈ శిబిరాల్లో వినికిడి లోపం, చేతులు%–%కాళ్ల లోపం, చూపు లోపం, మానసిక వెనుకబాటు, మానసిక అనారోగ్యం ఉన్నవారికి వర్గాల వారీగా ప్రత్యేక స్లాట్లు కేటాయించబడ్డాయి. మొత్తం 11 శిబిరాలు నిర్వహించబడతామరియ అక్టోబర్ 7, 14, 28 తేదీల్లో వినికిడి లోపం ఉన్నవారి కోసం, అక్టోబర్ 9, 16, 23, 30 తేదీల్లో చేతులు%–%కాళ్ల లోపం మరియు చూపు లోపం ఉన్నవారి కోసం, అక్టోబర్ 10, 17, 24, 31 తేదీల్లో మానసిక వెనుకబాటు మరియు మానసిక అనారోగ్యం ఉన్నవారి కోసం శిబిరాలు జరుగ నున్నాయి. శిబిరాలకు హాజరయ్యే దివ్యాంగులు తమతోపాటు మీ సేవ ద్వారా బుక్ చేసిన సదరం స్లాట్ రసీదు, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటో, తాజా వైద్య రిపోర్టులు తీసుకురావాలి. చేతులు%–%కాళ్ల లోపం ఉన్నవారు గాంధీ లేదా ఉస్మానియా ఆసుపత్రుల రిపోర్టులు, మానసిక వెనుకబాటు మరియు మానసిక అనారోగ్యం ఉన్నవారు ఎర్రగడ్డలోని జాతీయ మానసిక ఆరోగ్య సంస్థ (నిమ్హా) నుండి ఐక్యూ రిపోర్టులు, వినికిడి లోపం ఉన్నవారు కోటి ఈఎన్‌టి/ ఎన్‌ఐహెచ్‌హెచ్ నుండి బేరా రిపోర్టులు తప్పనిసరిగా తీసుకు రావాలని అధి కారులు సూచించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద హాజరు కావాలని, సదరం స్లాట్లు మీ సేవలో అందు బాటులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.